క్లుప్తంగా

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్: మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలో నిర్వహించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ప్రచార పోస్టర్‌ను బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్, నాయకులు తాళ్ల జంగయ్యగౌడ్, రామారావు, కాటమయ్య, నరహరి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామంలో ఇండియన్ ఏసియన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 350 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల, భిక్షపతి, నర్సింహ, దినాకర్, జాన్‌ప్రసాద్, సంపత్, డాక్టర్స్ స్వాతి, భారత్, భక్తిసింగ్, మనోజ్ఞ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

మోత్కూరు : రంజాన్ మాసం ప్రారంభమవున్న నేపథ్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడీబజార్‌లోని మసీదు పరిసరాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ పరిశీలించారు. పారిశుద్ధ్యం, లైటింగ్ ఏర్పాటు చేయిస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంట ముస్లిం పెద్దలు ఖాజామియా, మహ్మద్‌అలీ ఉన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని వినతి

రామన్నపేట : రామన్నపేట రైల్వే స్టేషన్‌లో నారాయణాద్రి, ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కోరుతూ టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్, బీజేపీ సీనియర్ నాయకుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి బుధవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను సికింద్రాబాద్‌లోని రైల్వేస్టేషన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామన్నపేటలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

వలిగొండ : మండలంలోని ఆరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సుంకిశాల పరమేష్ అతడి తండ్రి యాదయ్య ఇటీవల మృతి చెందారు. బుధవారం పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరమేష్ చిన్ననాటి మిత్రులు రూ. 67,500, కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు రూ.35వేల రూపాయలు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి సహకారంతో రూ. 25 వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజి పాపిరెడ్డి, బుర్ర నర్సింహ, తాల నాగరాజు, చిట్టెడి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాలు, శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, నర్సింహారెడ్డి, కరుణాకర్, ప్రతాపరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని హైస్కూల్ ఏరియాకు చెందిన ఎండీ.గాలీబ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రాయల్‌యూత్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. 30వేలను బుధవారం మున్సిపల్ కౌన్సిలర్ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఎండీ.బాబాషరీఫ్ అందజేశారు. కార్యక్రమంలో రాయల్ యూత్ అధ్యక్షుడు యూసుఫ్, షాదీఖాన చైర్మన్ షేక్ కరీం, మాజీ చైర్మన్ ఎజాస్‌పాష, చోటేభాయ్, అబ్దుల్లా, ఇమ్రాన్, ఫర్హీన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

అడ్డగూడూరు : అకారణంగా ఓ వ్యక్తిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని మంగమ్మగూడెం గ్రామానికి చెందిన మారిశెట్టి మల్లేష్ మంగళవారం రాత్రి మండల కేంద్రంలో ఉన్న తన మొబైల్ షాపును మూసివేసి స్వగ్రామమైన మంగమ్మగూడెంకు వెళ్తున్నాడు. ఆ సమయంలో అకారణంగా తనపై మేకల పవన్, బాలెంల విద్యాసాగర్ మరి కొంతమంది వ్యక్తులతో కలిసి దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మారిశెట్టి మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై..

అడ్డగూడూరు : కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. బుధవారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మంగమ్మగూడెం గ్రామానికి చెందిన మారిశెట్టి మల్లేష్ తనను కులం పేరుతో దూషించాడని అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన మేకల పవన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మారిశెట్టి మల్లేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

శిథిలావస్థలో గ్రంథాలయ భవనం

- పెచ్చులూడి పడుతున్న భవనం పైకప్పు
- భయాందోళనలో పాఠకులు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

రామన్నపేట : పదిమందికి విజ్ఞానాన్ని అందించేందుకు మండల కేంద్రంలో నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరింది. భవనం పైకప్పు పెచ్చులూడి పడుతోంది. ఇనుపచువ్వలు తేలాయి. భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో నిత్యం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. కొంతమంది పాఠకులు గ్రంథాలయానికి రావడమే మానేశారు. అధికారులు పలుమార్లు శిథిల భవనాన్ని చూసి వెళ్తున్నారే తప్పా.. భవనానికి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించడం లేదని పలువురు వాపోతున్నారు.

1988లో ప్రారంభం..

ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ పరిధిలోని రామన్నపేట శాఖ గ్రంథాలయం శాశ్వత భవన నిర్మాణానికి 1986లో శంకుస్థాపన చేశారు. 1988లో భవనాన్ని ప్రారంభించారు. గ్రంథాలయంలో ఆధ్యాత్మికంతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్, నవలలు వార, దినపత్రికలు అందుబాటులో ఉన్నాయి. భవన



రామన్నపేట గ్రంథాలయం

నిర్మాణం జరిగి 36 ఏళ్లు కావడంతో భవనం శిథిల దశకు చేరింది.

సరైన నిర్వహణ మరమ్మతులు లేక పఠనాలయం, పుస్తకాలను భద్రపరిచే గది, హాలు పైకప్పు పూర్తిగా దెబ్బతింది. అప్పుడప్పుడు భవనం పైనుంచి పెచ్చులూడి పడుతున్నాయి. అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు గ్రంథాలయం అభివృద్ధిని పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. రీడింగ్‌హాల్‌లో సరైన ఫర్నీచర్ లేదు. వాష్‌రూమ్‌లు లేవు. శిథిలావస్థలో ఉన్న భవనానికి మరమ్మతులు కూడా చేయకపోవడంతో పాఠకులు సరిగా రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలని పాఠకులు కోరుతున్నారు.



చువ్వలు తేలిన భవనం పైకప్పు

నూతన భవనం నిర్మించాలి



గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు కూడా చేయకపోవడంతో భవనం పూర్తిగా దెబ్బతింది. పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. గ్రంథాలయాన్ని వెళ్లాలంటే భయపడాల్సి వస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన భవనం నిర్మించాలని కోరుతున్నాం.

– వడ్లకొండ సాయి, రామన్నపేట

మైనార్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి

భువనగిరి : మైనార్టీ గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్ అన్నారు. బుధవారం మండలంలోని పగిడిపల్లి గ్రామ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీ గురుకుల పాఠశాలలను ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలను సందర్శించి పక్కా భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ఆవాజ్ కమిటి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే లతీఫ్,ఉపాధ్యక్షుడు ఎండీ యూసుఫ్, ఎండీ సలీం, సాజీద్ తదతరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

భువనగిరి : భువనగిరి పట్టణ, రూరల్ మర్చంట్ అసోసియేషన్ ఆఫ్ ఎలక్ట్రికల్ ప్లంబర్స్ పెయింట్స్ శానటరీ అండ్ టైల్స్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మీసాల నరేష్, ప్రధాన కార్యదర్శి తెల్జూరి రాములు, సభ్యులుగా చేగూరి శంకర్, లింగారెడ్డి, గుండు అర్జున్‌రెడ్డిలు ఉన్నారు. అనంతరం జిల్లా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ పద్మను నూతన కమిటీ సభ్యులు కలిశారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, కరుణాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో బుధవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులుగా, ఉన్నతాధికారులుగా వ్యవహరించి అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, హెచ్‌ఎం పంజాల నర్సయ్య పాల్గొన్నారు.

పాలకవర్గం పదవీ కాలం పొడిగించొద్దు

భువనగిరిటౌన్ : చందుపట్ల పీఏసీఎస్ పాలకవర్గం పదవీకాలం పొడిగించొద్దని కోరుతూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్ , కాలభైరవ, దంతురి భాస్కర్, కరుణాకర్, అశోక్ , శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం (తుర్కపల్లి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం పార్టీ శ్రేణులు పనిచేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కలుపుకొని కొత్తపాత అనే తేడాలు లేకుండా అందరూ కలిసి కాంగ్రెస్ గెలుపుకోసం పాటు పడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అనంతరం గోపాల్‌పూర్ గ్రామంలో కొండ పోచమ్మ



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

సాగర్ ప్రాజెక్ట్ ద్వారా వచ్చే గోదావరి సాగు జలాల కాలువలను పరిశీలించారు. బొమ్మలరామారం మండలం తిమ్మాపూర్ నుంచి ప్యారారం, సోలీపేట్ చెరువు నుంచి మేడిపల్లి గ్రామం వరకు గల షామీర్‌పేట్ వాగులోకి గోదావరి జలాలను అందించేందుకు చర్య తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

ఆలేరురూరల్ : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్వహించిన కార్యశాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. నల్గొండ – వరంగల్ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఏడాది దాటిన ఏఒక్క హామీలు అమలు కాలేదన్నారు. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు ఏ ఒక్క సంక్షేమ పథకం అందలేదన్నారు. దేశ ప్రజలంతా కేంద్రంలోని నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పడాల శ్రీనివాస్, దాసరి మల్లేశం, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, అశోక్, చంద మహేందర్, చిరిగె శ్రీనివాస్, మాధవి, రచ్చ శ్రీనివాస్, తునికి దశరథ, అచ్చయ్య, పూజారి కుమారస్వామి, బైరి మహేందర్, నంద గంగేష్, శ్రీధర్, నరేందర్, శ్రీనివాస్, అర్చన, అమరేందర్, హనుమంతు, కిషన్, వెంకటేష్ పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

భువనగిరి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ -నల్లగొండ- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రభారి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల పై జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు ప్రతి రోజు ఉపాధ్యాయులను కలవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారి వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి రవీందర్, సీఎస్‌రెడ్డి, పడమటి జగన్‌హన్‌రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, మాయ దశరథ, చంద్రశేఖర్, డీఎల్ఎస్ గౌడ్, వైజయంతి, పట్నం కపిల్, కృష్ణ, సుదర్శన్, సురేష్, ప్రభాకర్,శైలేష్, రాజు పాల్గొన్నారు.

సమ్మక్క-సారలమ్మలకు పూజలు



చల్లూరు నుంచి యాదాద్రి మేడారానికి ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు, భక్తులు

రాజాపేట : మండలంలోని చల్లూరు శివారులోని యాదాద్రి మేడారంలో సమ్మక్క-సారక్క వనదేవతల మినీ జాతర బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం, బొడ్రాయి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం నుంచి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా జలకడవాలతో యాదాద్రి మేడారం వెళ్లి సమ్మక్క సారలమ్మ వనదేవతలకు పూజారులు భూపాల్, ఉపేందర్ పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వనదేవతలకు పసుపు, కుంకుమలు, గాజులు, నూతన వస్త్రాలతో ఒడి బియ్యాలు సమర్పించుకుని బెల్లంతో మొక్కులు తీర్చుకున్నారు. చిన్న మేడారంలో కూడా పూజలు నిర్వహించారు.

సీసీ కెమెరాల బహూకరణ

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి బుధవారం సీసీ కెమెరాలను , కొల్లూరు పాఠశాలకు కంప్యూటర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, ఎజాజ్, వెంకటేశ్వరాజు, మాజీ ఎంపీపీ అశోక్, నీలం పద్మ, అనిత, వెంకటస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, దశరథ, కరుణాకర్ పాల్గొన్నారు.

ప్రకాశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేత

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బండారు ప్రకాశ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ బుధవారం తెలిపారు.

అన్నపూర్ణేశ్వరి ఆశ్రమ వార్షికోత్సవం

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రంలోని శ్రీఅన్నపూర్ణేశ్వరి ఆశ్రమ పంచమ వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ శంకరానందస్వామిజీ ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపడిపూజ, రుద్రహోమం, అన్నపూర్ణేశ్వరి సమేత కాశీ విశ్వనాథుడికి అభిషేకం, గీత జ్ఞాన యజ్ఞంచ శివార్చన, పూర్ణాహుతి, శివస్వాములచే మహాపడిపూజ నిర్వహించారు. శ్రీదయానంద స్వామి, నిత్యానందభారతి, దుర్గానందస్వామీజి, శంకరస్వామిజీలు భక్తులకు ఆధ్యాత్మికతపై ఉపన్యాసం చేశారు.

ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా క్రిష్టాఫర్



క్రిష్టాఫర్

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన సంగిశెట్టి క్రిష్టాఫర్‌ను ఉద్యమకారుల సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుల్తానా యాదగిరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా క్రి ష్టాఫర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ కా రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నా రు.

మున్నూరుకాపు నాయకుల ముందస్తు అరెస్టు

మోత్కూరు : మున్నూరుకాపు సమస్యల పరిష్కారించాలని తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులను ఆదివారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టయినవారిలో మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, నాయకులు బయ్యని రాజు, కలిమెల నర్సయ్య, కందుల విక్రాంత్, బయ్యని గిరిప్రసాద్, పోలినేని స్వామిరాయుడు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం

రామన్నపేట : విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ (1104)యూనియన్ రాజీలేకుండా పోరాడుతుందని యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లె రమేష్, గంగుల సోమేశ్వర్‌రెడ్డి అన్నారు. యూనియన్ 75వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రామన్నపేట సబ్‌స్టేషన్ ఎదుట జెండాను ఎగురవేశారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ పోరాటాల ఫలితంగా అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. విద్యుత్‌శాఖలోని 80శాతం ఉద్యోగులు 1104 యూనియన్‌లో ఉండడం చరిత్రాత్మకమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు యాదయ్య, సురేష్, నల్ల రాములు, చాంద్‌పాషా, మహేష్, కూనూరు మహేష్, సత్తిరెడ్డి, వేణు, యాదగిరి పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సంక్షేమమే ధ్యేయం

చౌటుప్పల్ : విద్యుత్ కార్మికుల సంక్షేమమే 1104 యూనియన్ ధ్యేయమని ఆ యూనియన్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షుడు అల్లె రమేష్, ప్రధాన కార్యదర్శి గంగుల సోమేశ్వర్‌రెడ్డి అన్నారు. యూనియన్ స్థాపించి 75ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం డివిజన్ కేంద్రంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన అనునిత్యం పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి ఏ.తిరుమలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్‌రెడ్డి, డివిజన్ అదనపు కార్యదర్శులు టంగుటూరి అశోక్, నోముల యాదయ్య, ప్రతినిధులు సురేష్, శ్రీరాంరెడ్డి, సత్యనారాయణ, కొలను కృష్ణారెడ్డి, భిక్షం, సోమన్న, నాగరాజు, శ్రీశైలం, మహేష్ పాల్గొన్నారు.



రామన్నపేట : 1104యూనియన్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మోత్కూరు : విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి 1104 యూనియన్ కృషి చేస్తుందని ఆ యూనియన్ మోత్కూరు సబ్ డివిజన్ లీడర్ గొడిశాల వెంకన్న అన్నారు. బుధవారం సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట 1104 యూనియన్ ఏర్పడి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూనియన్ కార్యాలయం ఎదుట జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గొడిశాల నర్సయ్య, డివిజన్ అదనపు కార్యదర్శి ముత్యం గోపాల్, సెక్షన్ లీడర్లు కాటం శ్రీనివాస్, ఉపేంద్రా చారి, శేఖర్, మచ్చగిరి, నాయకులు జాకీర్‌హుస్సేన్, సోమయ్య, టి.శ్రీనివాస్, పి.శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, వెంకటేష్, నరేష్, సురేష్, మహేష్, కిరణ్, తిరుమల్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్



మాట్లాడుతున్న గోదా శ్రీరాములు

భువనగిరిటౌన్ : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా తయారు చేసినట్లు ఉందని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు బుధవారం పట్టణ కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సమావేశాన్ని సీపీఐ జిల్లా కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దయాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఖనిజ సంపద లూటీ కోసం అడవులను బడా కార్పొరేట్లకు కట్టబెట్టాలని మోదీ సర్కారు ప్రయత్నం చేస్తుందన్నారు. 30కోట్ల మంది ఉపాధి కూలీలకు రూ.2 లక్షల కోట్లు ఎందుకు కేటాయించలేదన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు తగ్గించారన్నారు. సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సలగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, దాసరి లక్ష్మయ్య, ఇంజా హేమలత పాల్గొన్నారు.

కొలనుపాక వాగుపై బ్రిడ్జి నిర్మించాలని రాస్తోరోకో

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక వాగుపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం కొలనుపాక రోడ్డుపై బైఠాయించి రాస్తోరోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు వాగు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారన్నారు. వాగుపై బ్రిడ్జి నిర్మించి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డ నాగరాజు, మామిడాల సోమయ్య, బాలమల్లేష్, తలారి వెంకటేష్, బాలనర్సయ్య, ప్రవీణ్, మహేష్, క్రాంతి, నవీన్, భాను, మధు, శ్రీశైలం, అశోక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించి రాస్తోరోకో చేస్తున్న సీపీఐ నాయకులు

ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభం



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : దిల్‌సుఖ్‌నగర్ నుంచి పోచంపల్లి వరకు దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన మూడు మెట్రోడీలక్స్ ఆర్టీసీ బస్సు సర్వీసులు బుధవారం ప్రారంభమయ్యాయి. పట్టణ కేంద్రం లో ఆర్టీసీ బస్సుకు కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేశ్, నేతాజీ యువజన సంఘం నాయకులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం నాయకులు కుడికాల రాంనర్సింహ, గునిగంటి వెంకటేష్, ముప్పిడి శ్రీను, చెరుకు ఆనంద్, కీర్తి భాస్కర్, కొండమడుగు రాజు, మక్తాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బృందావనం కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలువురు కాలనీ వాసులు బుధవారం తహసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమీషనర్ కె.నర్సింహా రెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. తాగునీరు, డ్రెయినేజీలు,సీసీరోడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

బాధ్యతల స్వీకరణ

మోటకొండూర్: ట్రాన్స్‌కో ఏఈగా ఎస్.సుదర్శన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సెక్షన్ అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టౌన్ లైన్‌మెన్ సత్తయ్య, కృష్ణారెడ్డి, సత్తయ్య, బాలరాజు, ఏఎల్‌ఎం రమేష్, శ్రీధర్, మహేష్, నరేష్, నర్సింహులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో విలువ

చౌటుప్పల్ : చదువులో రాణిస్తేనే సమాజంలో మనిషికి చక్కటి విలువ ఉంటుందని, లేకుంటే ఎవరూ పట్టించుకోరని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన కృష్ణవేణి హైస్కూల్ 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ఆట, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉన్నతంగా ఎదిగిన పాఠశాల పూర్వ విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతటి వ్యక్తికైనా చదువులో కొత్తదనం ద్వారా ప్రత్యేక స్థానం లభిస్తుందన్నారు. విరహత్‌అలీ మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులు భవిష్యత్‌పై ప్రణాళికలు రూపొందించుకుంటే లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చన్నారు. పాఠశాల చైర్మన్ గుత్తా గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, డైరెక్టర్ గుత్తా కవిత, ప్రిన్సిపాల్ రమేష్ పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : బస్వాపురం రిజర్వాయర్‌లో భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణ రెడ్డి బుధవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు శిథిలావస్థకు చేరి కూలిపోయే స్థితికి వచ్చాయన్నారు. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారన్నారు. నష్టపరిహారం ఇవ్వడానికి ఎందుకు కాలయాపన చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వల్దాస్ రాజ్ కాళభైరవ, వలందాసు గండేయ్య,పిన్నం గణేష్, హరినాథ్, సుదర్శన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

వలిగొండ : పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దని వైద్యాధికారి సుమన్ కల్యాణ్ అన్నారు. మండలంలోని అరూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పొగాకు, నార్కోటిక్ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పాఠశాలను పొగాకు రహిత సంస్థగా ప్రకటించి సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసిద్ధ్,సిబ్బంది ఇస్తారి, ప్రవీణ్, రమేష్, మరియమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

వలిగొండ : మండలంలోని దుప్పెల్లిలో గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందుజ్ఞాన వేదిక సమితి సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవేందర్, లతా, పంచాక్షరీ, లావణ్య, రామరాజు, కవిత, శంకరయ్య, ఉపేందర్, లక్ష్మీనారాయణ, లింగస్వామి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య పరిష్కరించాలి

ఆలేరురూరల్ : మండలంలోని శ్రీనివాస్‌పురం గ్రామంలో నెలకొన్న తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మాజీ సర్పంచ్ వడ్ల నవ్యశోభన్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చొడబోయిన కనకయ్య, స్వామి, చంద్రమౌళి, సంజీవులు, సత్యనారాయణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

బెల్టు దుకాణాల్లో తనిఖీలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని భద్రావతి కాలనీలో నిర్వహిస్తున్న బెల్టు దుకాణాలపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఓ దుకాణంలో 6లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని దుకాణం నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.